

మోచర్లలో 'పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని మోచర్ల, చేవూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది. పొలంబడి కార్యక్రమాలను నిర్వహించారు. సబ్-కలెక్టర్ శ్రీపూజ వరి నాట్లు వేస్తున్న పొలాన్ని సందర్శించారు. వరినాట్లు వేయు చున్న వారితో పాల్గొని స్వయంగా వరినాట్లువే వేశారు .మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ చేవూరు పొలంబడి కార్యక్రమంలో మాట్లాడారు.

'బిపిసిఎల్' ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

- ◆రామాయపట్నం వద్ద ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్
- ◆ 6.000 ఎకరాలు అందించేందుకు అంగీకారం
- ◆ప్రత్యేక చొరవ చూపిన ఎంపి 'వేమిరెడ్డి'
- ◆ముఖ్యమంత్రికి చంద్రబాబుకు ప్రత్యేక కతజ్ఞతలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :

నెల్లూరు జిల్లా రామా యపట్నం సమీపంలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ కంపెనీ ఏర్పాటులో మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే రామాయపట్నం కేంద్రంగా కంపెనీ ఏర్పాటు చేసేందుకు బీపీసీఎల్ యాజమాన్యం అంగీకరించగా.. గురువారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ దీనిపై సుధీర్ఘంగా చర్చించింది. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ.96 వేల కోట్లతో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బీపీసీఎల్ ఏర్పాటు కానుండటం జిల్లా ప్రజలకు ఎంతో గర్వకారణమని, పారిశ్రామికంగా జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాను ఎంపిగా ప్రాతినిథ్యం వహిస్తున్న నెల్లూరు జిల్లాలో, తన హయాంలో ఇంత భారీ పరిశ్రమ ఏర్పాటు కావడం చాలా గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఎంపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపి వేమిరెడ్డి ప్రత్యేక చొరవ..

బీపీసీఎల్ కంపెనీ జిల్లాలోని రామాయపట్నంలో ఏర్పాటు అయ్యేందుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిశారు.రామాయపట్నం వద్ద కంపెనీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించడంలో సక్సెస్ అయ్యారు. సిఎం చంద్రబాబును కలిశారు.బీపీసీఎల్ ప్రతినిధులతో ఢిల్లీలో చర్చించారు. ఇటు సిఎం చంద్రబాబు ఆశీస్సులు, అటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చొరవతో జిల్లాకు బీపీసీఎల్ ప్లాంట్‌ను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాధించారు. జిల్లా అభివృద్ధికి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన ఎంపి వేమిరెడ్డి జిల్లాకు కావాల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు ఆయన పరిష్కారం చూపారు. జిల్లా వైద్య కళాశాలలో పీజీ సీట్లు సాధించడం మొదలు... ఈఎస్‌ఐసీ హాస్పిటల్‌కు స్థల పరిశీలన, బిట్రగుంట రైల్వే, పాటూరు చేనేత క్లస్టర్‌కు నిధుల మంజూరు చేయించం, మిథాని పై కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఆయన.. జిల్లా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. వివిధ వివిధ ప్రాజెక్టులు జిల్లాకు తెచ్చేందుకు నిరంతరం పని చేస్తున్నారు. ప్రజాసేవే పరమార్థంగా రాజకీయాల్లో కొత్త ఒరవడి తెస్తున్నారు.

ప్రస్తుతం రామాయపట్నం కేంద్రంగా రూ.96 వేల కోట్లతో బీపీసీఎల్ ఏర్పాటుతో పారిశ్రామికంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాల పరంగా సమూల మార్పులు రానున్నాయి. బీపీసీఎల్‌తో దాదాపు 15 అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కానుండటంతో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభించనుంది. పరిశ్రమ నిర్మాణ సమయంలోనే దాదాపు 1 లక్ష మందికి ఉపాధి లభించనుండటం సాధారణ విషయం కాదు. జిల్లా సమగ్రాభివద్ధిలో బీపీసీఎల్ ప్లాంట్ ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని ఎంపి వేమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధుల నిర్వహణలో పౌర సేవలకు సంబంధించి మెరుగైన పనితీరును కార్యదర్శులు ప్రదర్శించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక 12/1 మేకల వారి తోట, 2/2 నేతాజీ నగర్ సచివాలయాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని టిడ్కో గహ లబ్ధిదారులను గహ ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

చెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -గుడ్లూరు : పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న మూడు వేప చెట్లను నరికి అమ్ముకుంటున్న దార కాని పాడు నివాసి కాకుమాని నాగేశ్వరరావు పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తహశీల్దార్ లావణ్యకు రాళ్లపాడు దళితులు వినతి పత్రం అందజేశారు. రాళ్లపాడు దళితులు, ఎర్ర జొన్న మాలకొండయ్య, దగ్గుబాటి రమణయ్య, దన్యాసి స్టాలిన్, వీరయ్య, తల తోటి శీను, దగ్గుబాటి మాల్యాద్రి, సుదర్శ హరి, గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

మౌలిక వసతులను మెరుగుపరచండి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గహ సముదాయాల ప్రాంగణాలలో మౌళిక వసతులను మెరుగుపరిచి, లబ్ధిదారులకు గహాలను అందుబాటులోకి తీసు కురావాలని కమిషనర్ తేజ అధికారులను ఆదేశించారు. స్థానిక అల్లిపురం లోని గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గహాలలో నివాసం ఉంటున్న ప్రజలకు మంచినీటి సమస్య ప్రాధాన్యతను గుర్తించి అవసరం మేరకు నీటి సరఫరా పెంచాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ. డి.ఈ.ఈ.ఏ.ఈ. లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఈ.ఈ శ్రీని వాసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాతీయ సంతాప దినాలు పురస్కరించుకొని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సంతాప సభ నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు నాయకులు నివాళులర్పించారు. దేశ ఆర్థిక పటిష్టతకు మన్మోహన్ సింగ్ విప్లవాత్మక నిర్ణయాలు దోహదపడ్డాయని ఆ అభివద్ధి ఫలాలు అందరూ నేడు పొందుకుంటున్నారని చేవూరు తెలిపారు. సురేష్ బాబు, శ్రీనివాసులు రెడ్డి, ఫేయాజ్,బాల సుధాకర్, మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ హుస్సేన్ భాష ,గణేష్ బాబు, గ్వాస్ మొహిద్దిన్, అల్లాద్దీన్,మల్లికార్జున్ రెడ్డి ఉన్నారు.

డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి -సైదాపురం

సైదాపురం మండలం ఎంపిడిఒ కార్యాలయంలో అసోసియేషన్ అఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ గురువారం జరిగింది. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు యూనియన్ క్యాలెండర్ ఎంపిడిఒ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఎంపిడిఒ పురుషోత్తం, శివకుమార్, ఏఒ మురళీకష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎఈ ముని మనోజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు.వెల్ఫర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

పరామర్శిస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

పలువురికి 'బుర్రా'పరామర్శ

ప్రజాశక్తి - లింగసముద్రం

మండల వైసిపి జెసిఎస్ కన్వీనర్ వరికుడి కష్ణారెడ్డి భార్య వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ రాళ్లపాడు లోని కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.తొలుత ఆయన ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్దనే ఉంటున్న మొగిలిచర్ల మాజీ సర్పంచ్ మలిరెడ్డి రాఘవరెడ్డిని పరా మర్శించారు. వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ,వైసీపీ నాయకులు తోకల కొండయ్య,గణేశం గంగిరెడ్డి, యర్రరెడ్డిపాలెం సర్పంచ్ డబ్బుగొట్టు మల్లికార్జున, నోటి వెంకటేశ్వర రెడ్డి,చీమల శ్రీనివాసులు ఉన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

ముక్కోటి ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజ లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పా ట్లు చేయాలని నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోష్ అనూష కోరారు.ఈనెల 10 న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రంగనాయకులపేటలో కొలువై ఉన్న తల్పగిరి రంగనాథ స్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు గురించి దేవాలయ ఆవరణలో గురువారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఒ పలు సూచనలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, పోలీస్ సీఐ అన్వర్, స్థానిక నాయకులు శ్రీనివాసులు ఉన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్ల భవన్‌లో పెన్షనర్ల జీవన్ ప్రమాణ్, లైఫ్ సర్టిఫికేట్ల కార్యక్రమం నిర్వహించారు. పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్ఎం గౌస్, ఎస్‌పివిఎన్ మూర్తిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ ట్రెజరీ అధికారి ఎస్‌కె అహ్మద్ ప్రారం భించారు. అసోసియేట్ అధ్యక్షులు ఎన్ శ్రీనాథ్, వైస్ ప్రెసిడెంట్ వి.వీరేంద్రనాథ్, డి.గోపాల్, ఎస్‌కె ఖాజారసూల్, కార్యనిర్వహక కార్యదర్శి సిహెచ్ రఘునాథ్, సంయుక్త కార్యదర్శి కె.సుబ్బారావు, దామెదరం, ఎ.కోటిరెడ్డి, పి.వేణు పాల్గొన్నారు.

దోభీ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిఒ నంబరు 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఇస్తానన్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేయాలని ఏపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రేకులగుంట అంకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ జిఒ నంబర్ 27 ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ధోబి పోస్టు భర్తీ చేసి రజక కుటుంబాల్లో ఉన్న యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్నారు. రజక కార్పొరేషన్ కి కనీసం1000 (వెయ్యి) కోట్ల రూపాయలు కేటాయించాలని, కార్పొరేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీతో ప్రతి రజక కుటుంబానికి రూ.5 లక్షలు రుణాలు ఇవ్వాలని, పట్టణ కేంద్రాల్లో మోడ్రన్ ధోబి గాడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. గుంపర్లపాటి కామయ్య రిటైర్డ్ హెడ్మాస్టర్ మాట్లాడారు. రజక సంఘం జిల్లా నాయకులు పాతపాటి రాధాకష్ణ, పొదిలి మదన్, ఆములూరి వెంకటేశ్వర్లు, కనూపూరు రమేష్, కంచర్ల సాయి కృష్ణ తదితరులు ప్రసంగించారు, పాల్గొన్న రజక వత్తిదారుల సంఘం నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు ఉన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎన్‌సిసి శిబిరానికి 'ప్రకాశం' విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

ఈనెల 4న రాజస్థాన్ లోని ఉదయపూర్ లో ప్రారంభం కానున్న ఎన్.సి.సి డైరెక్టరేట్ శిబిరానికి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని ప్రియంవద ఎంపిక కావడం హర్షనీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. ఎపి, తెలంగాణాల నుంచి 150 మందిని ఎంపిక చేశారు. .ఇందులో 34(ఎ) బెటాలియన్ లో ఉన్న 9 కళాశాలల నుండి ఇద్దరు అమ్మాయిలు ఎంపిక కాగా ఒకరు ప్రకాశం కాలేజీకి చెందిన అమ్మాయి కావడం విశేషమని ఎన్.సి.సి కన్వీనర్ ఎస్.ఎన్.మీరావలి పేర్కొన్నారు.

కాలేజీ యాజమాన్యం ఎన్.సి.సి నిర్వహణకు ఇస్తున్న ప్రోత్సాహం రైఫిల్ ఫైరింగ్,ట్రెక్కింగ్ తదితర పలు రంగాల్లో ప్రకాశం విద్యార్థులు రాణిస్తున్నారని ఎన్.సి.సి కోచ్ హిమామ్,సంతోష్ లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉదయపూర్ క్యాంపుకు ఎంపికైన ప్రియంవదను ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ అభినందించారు.

ఎన్‌సిసి ఎంపికైన ప్రియం వద

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఇంటూరి మాట్లాడుతూ రామాయపట్నం పోర్ట్ భూ నిర్వాసిత గ్రామాలైన కర్లపాలెం, సాలిపేట గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద నూతన గహ నిర్మాణములు మరియు మౌలిక వసతుల కల్పనకు సంక్రాంతి తర్వాత రాష్ట్ర మంత్రి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదల ఆరోగ్య విషయంలో పూర్తిగా విస్మరించిందని, గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు కూడా అంతంతమాత్రంగా ఉండేవని విమర్శించారు.

చెక్కుల పత్రాలను అందజేస్తున్న ఎంఎల్ఎ

'ఇంటూరి'కి పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

నూతన సంవత్సరం సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించిన అనంతరం పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాద్ , కార్యనిర్వాహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

వక్ఫ్ బోర్డు అధికారి షఫీ ఉల్లాకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :వక్ఫ్ బోర్డులో సుధీర్ఘ కాలంగా పనిచేస్తూ విధినిర్వహణ లో మృతి చెందిన షేక్. మొహమ్మద్ షఫీవుల్ల భౌతిక కాయాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ టీడీపీ నేత అమీర్ బాబు తో కలిసి కడపలోని రవీంద్ర నగర్‌లో వారిని నివాసంలో సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం వక్ఫ్ బోర్డ్ తరఫున లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ను కుటుంబసభ్యులకు అందజేశారు. వక్ఫ్ బోర్డ్ మెంబర్ దావూద్ బాషా బాఖావి, వక్ఫ్ బోర్డ్ సీఈఓ అబ్దుల్ ఖాదిర్, కడప జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ గౌస్, జాఫర్ షరీఫ్, రియాజ్, అన్వర్, మైజుల్లా హుస్సేనీ, సమీర్ పాల్గొన్నారు.



షఫీ ఉల్లాకు నివాళి అర్పిస్తున్న అబ్దుల్ అజీజ్

మురుగును పరిశీలిస్తున్న అధికారులు

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య స్థానిక 54 వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలోని వివిధ ప్రాంతాలు, వెంకటేశ్వరపురం టిడ్కో గహ సముదాయాల ప్రాంగణాలను స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించే గురువారం శుభ్రం చేశారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ,డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత, దోమల మందు పిచికారి, జంగల్ క్లియరెన్స్ తదితర పనులను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను కమిషనర్ సూర్యతేజ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో 11 వ డివిజన్ రాంజీ నగర్ ట్రాన్స్ఫారం పాయింట్ వద్ద వున్న చెత్తను తొలగిం చనందున సంబంధిత శానిటేషన్ కార్యదర్శికి షోకాజు నోటీసు ఇవ్వమని ఆదేశించారు.

రేపు రాజీవ్ రంజన్ మిశ్రా రాక

ప్రజాశక్తి-నెల్లూరు

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణలో భాగంగా నెల్లూరు పర్యటనకు విచ్చేస్తున్న వన్ మాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు విజ్ఞప్తులు అందించాలని సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో వన్ మాన్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా అధికారులతో సమావేశమవుతారు. అనంతరం విజ్ఞప్తులు స్వీకరిస్తారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం(ఏఐటియుసి), ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు పముజల దశరథ రామయ్య పాల్గొన్నారు.పముజల వనజాక్షమ్మ, గౌరవ అధ్యక్షులు చల్లా నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య, మరియు కార్యవర్గ సభ్యులు, నారాయణ ,రాజశేఖర్, లక్ష్మీనరసయ్య, అప్పారావు ,పులి జనార్ధన్, మన్నెంరాంబాబు, తదితరులు పాల్గొన్నారు

యూనిట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న వైద్యులు

'ఆర్ఐసియు' యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని జిజిహెచ్‌లో ఆర్ ఐ సి యు అనగా రెస్పిరేటరీ ఇంటెన్సీ కేర్ యూనిట్ పునః ప్రారంభించారు. ఈ యూనిట్ ద్వారా నిరుపేద ప్రజలకు వెంటిలేటరు సంబంధించిన చికిత్సలు ఉచితంగా అందజేసేందుకు అవకాశం ఉంటుంది. గురువారం ఈ విభాగాన్ని ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ అనస్థీసియాలజీ డాక్టరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రొఫెసర్ ఆఫ్ అనస్థీసియాలజీ విభాగం డాక్టర్ శాంతిశ్రీ , డాక్టరు గంగాధర్, ఆర్థో విభాగం హెచ్ఓడి డాక్టరు మస్తాన్‌భాషా, జిజిహెచ్ కిచెందిన పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ఇరువురు ఘర్షణ

బుచ్చిరెడ్డిపాలెం:డిసెంబర్ 31 రాత్రి చిన్నపాటి ఘర్షణ దాడి చేసుకునే వరకు వెళ్లిన సంఘటన బుచ్చిరెడ్డిపాలెం మండల పరిధిలోని పెనుబల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గడిచిన రెండు రోజులుగా బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు గ్రామంలో మరోసారి ఘర్షణ జరగకుండా పోలీసులు గస్తీ ఏర్పాటు చేసిన గురువారం గ్రామంలోని హరిజనవాడకు చెందిన వైసిపి నాయకులు బుచ్చిరెడ్డిపాలెం చెందిన పలువురు రౌడీలను తీసుకువచ్చి దాడి చేసే ప్రయత్నం చేశారు. స్థానిక ప్రజలు ప్రతిఘటించి వారిని పోలీసులకు అప్పచెప్పారు. బుచ్చిరెడ్డిపాలెం ఎస్ఐ సంతోష్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులపై దాడికి ప్రయత్నించిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు సకాలంలో స్పందించడంతో తమకు ప్రాణహాని ఉంది అంటూ హరిజనవాడ గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. కొంతసేపు ట్రాఫిక్ ను అడ్డుకోవడంతో వారికి నచ్చజెప్పి రాస్తారోకోను ఆపించారు. తమని చంపడానికి వచ్చిన ముగ్గురిని అలాగే గ్రామంలో తమపై దాడికి పాల్పడ్డ నాగార్జున, సూర్యప్రకాష్, చంద్రశేఖర్ మరో ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని హరిజనవాడ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఘర్షణ పడుతున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి:నెల్లూరు డివిజన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్ (ఎఫ్.ఎన్.పి.ఓ)యూనియన్ 2025 వార్షిక నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం తపాలా శాఖ డివిజన్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసులు బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో ఆవిష్కరించారు.పోస్టల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎఫ్ఎన్ పిఓ యూనియన్ చొరవ చూపు తుందని కొనియాడారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరి స్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్.ఆర్.కె.హెచ్. ప్రసాద్, వి.ఎస్. పి(ఆర్)పి.రాజగోపాల్, ఎఫ్.ఎన్.పి.ఓ. యూనియన్ నాయకులు, సర్కిల్, డివిజన్ కార్యదర్శి సభ్యులు, కార్యకర్తలు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త నృత్య కళా నిలయంలో గురువారం నృత్య కళా నిలయం గురువు గంగిపట్నం లిఖిత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులు తమ నత్యాలతో అందరిని అలరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, సోనా హరి, సంస్థ సభ్యులు గౌ శ్రీ బుర్రా రఘు కుమార్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం మూత

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం, కొప్పురుపల్లి పంచాయతీ కార్యాలయం ఉదయం 11 గంటలైనా కార్యాలయం తెరవకపోవడంతో అర్జీ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వస్తుందని గ్రామస్తులు తెలిపారు. వేలకు వేలు ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న పంచాయతీ కార్యాలయాన్ని సమయానికి రావడం లేదని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

వసతి గృహాల్లో పరిశీలన

ప్రజాశక్తి-సంగం:సంగం, కొరిమెర్ల సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలను పంచాయతీ రాజ్ ఎస్ఇ అశోక్ కుమార్ పరిశీలించారు. వసతి గృహంలో ప్రధానమైన సమస్యలను మరమ్మతులు చేపట్టేందుకు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెపండుగ పథకం లో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో జిల్లాలో 67.33 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో 146 కి.మీ పొడవు సిమెంటు రహదారులు మంజూరు అయ్యాయని తెలిపారు.సంక్రాంతి సంబరాల్లో రహదారులు పూర్తి చేసి ప్రాభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటికే 86 కి.మీ పొడవు సిమెంటు రహదారులు పూర్తి చేశామని స్పష్టం చేశారు.గ్రామాల్లో దెబ్బతిన్న పంచాయతీ రహదారులు సైతం మరమ్మత్తులు చేసేందుకు కషి చేస్తున్నామన్నారు.కార్యక్రమం లో ఈఈ సుబ్బరాజు, డిఇ ఏడుకొండలు, ఎఇ రామయ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు వినీత్, అశీష్, తన్మయ్ పాల్గొన్నారు.

కోటపాడు రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:సంవత్సరాలుగా ఆ గ్రామస్తులు రోడ్డు కోసం చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. ఇటివల మీడియాలో వెలువడిన కథనాలతో పాటు ఆ గ్రామాల ప్రజలు, విద్యార్థులతో పోరాట ఫలితంగా అధికారులు రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టేందుకు సన్నదమవుతున్నారు. గురువారం మండలంలోని కోటపాడు రోడ్డును పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్ కుమార్, ఈఈ సుబ్బరాజు, డీఈఈ ఏడుకొండలు, ఏఈ సాంబశివారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.74లక్షలతో ఈ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కానుండడంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ ప్రధానికి సంతాపం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని ఎఎస్‌పేట రాష్ట్ర జాతీయ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ హబీబ్ బాషా నెల్లూరులోని ఇందిరా భవన్ లో భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం జరిగిన సంతాప సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో షేక్ కరిముల్లా,తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులపై తీర్మానాలు

ప్రజాశక్తి-ఉదయగిరి:పలు రకాల అభివృద్ధి పనులకు తీర్మానాలపై చర్చించినట్లు ఇఒ అండ్ పి ఆర్ డి కరిముల్లా తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే గ్రామసభను నిర్వహించి ముఖ్యంగా పంచాయతీ అధికారులు వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజల సమక్షంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలను సిద్ధం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

అధిక యూరియా వాడొద్దు

బుచ్చిరెడ్డిపాలెం: వరి సాగులో అధిక యూరియా వాడటం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని వ్యవసాయాధికారి ఎం సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మినగల్లు, పంచేడు గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంటలో మోతాదుకు మించిన యూరియా వాడటం వల్ల వరిలోశక్తి తగ్గి చీడపీడలు పెరగడం జరుగుతుందన్నారు. వాటిని నివారించడానికి పలు రకాల మందులను వాడటం జరిగి సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. అనంతరం ఎలుకల నివారణ గురించి రైతులకు పలు సూచనలు తెలియజేసి కొన్ని మందులను, నూకలను రాయితీతో రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు కే సుజాత, పి ఇందుప్రియ, గ్రామ సర్పంచ్ సూరా విజయ లక్ష్మి, బోర్రు రాము, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు వంటేరు శుభాకాంక్షలు

కావలి:నియోజకవర్గ శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి కావలి పట్టణం లోని ఎమ్మెల్యే కష్ణారెడ్డి నివాసం లో గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కష్ణారెడ్డికి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కష్ణారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలపటం ఆనందంగా ఉందని తెలిపారు. తమ ఇద్దరిది ఒకే ఊరు కావటం ఇద్దరు కూడా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలుగాకావలినియోజకవర్గం నుంచి గెలుపొందటం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇద్దరు కూడా పనిచేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.తాను తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేగా 1999 నుంచి 2004 వరకు కావలి నియోజకవర్గ అభివద్ధికి కషి చేశానని తెలిపారు.ఇక ముందు కూడా కావలి నియోజకవర్గ అభివద్ధికి తాము ఎప్పుడూ ముందుంటానని తెలిపారు.

పలుచోట్ల యాజమాన్య కమిటీ చైర్మన్లకు శిక్షణ

ఇందుకూరుపేటలో

బుచ్చిరెడ్డిపాలెంలో

మర్రిపాడులో

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఎంఇఒలు ఎస్.వి నాయక్, ఎం.వి.సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా ఎస్ఎంసి సభ్యుల విధులు, బాధ్యతలు, బాలల హక్కులు, యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహణ, సమకాలీన సమస్యలు వాటి పరిష్కారాలు వంటి అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ఎంసి చైర్మన్లు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం వలన విద్యా కమిటీ చైర్మన్‌ల విధుల పట్ల అవగాహన కలిగిందని, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అవగాహన వచ్చిందన్నారు. తాము చేయాల్సిన బాధ్యతలు తెలిసి వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోవూరు:ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటైన ఎస్ఎంసి కమిటీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మమేకమై పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా బాటలు వేయాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పాఠశాలల ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థు లకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం ఎస్ఎంసీ కమిటీలు ప్రతి నెల సమావేశాలు నిర్వహి ంచి పాఠశాల అభివద్ధికి కావాల్సిన పలు విషయాలపై చర్చించుకుని వాటిని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశా లలో మధ్యాహ్న భోజన పథకం, మరుగుదొడ్లు, మంచినీరు తదితర విషయా లపై ఎస్ఎంసీ కమిటీలు ప్రత్యేక దృష్టి సారించి అవి సక్రమంగా విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, రిసోర్స్ పర్సన్లు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం:పాఠశాలల సమగ్రాభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీలు చురుకైన పాత్ర పోషించి భాగస్వాములవ్వాలని కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి పెంచలయ్య అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం డిఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులు తమ బాధ్యతలు విధులు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. బడి బయట పిల్లలు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి మినిట్స్ బుక్కులో నమోదు చేయాలన్నారు. బాలల హక్కులు, ఆర్టిఈ 2009, పాఠశాల అభివృద్ధి ప్రణాళికల గురించి వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని చక్కగా అమలు చేయాలన్నారు. అందరి చేత "చేయి చేయి కలుపుదాం- బడిని అభివద్ధి చేద్దాం" అనే నినాదాన్ని చెప్పించారు. పాఠశాలల్లో అమలవుతున్న అన్ని విద్యా పథకాల గురించి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా కే హజరత్ బాబు, పి సురేంద్రయ్య, పివికే ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్ కుమార్, పి. వి. రత్నం, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

మర్రిపాడు:మండలంలోని అన్ని పాఠశాలల యాజ మాన్య కమిటీలకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్‌లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర అభివద్ధి కోసం పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ,కమిటీ సభ్యులు సమర్ధవం తంగా పనిచేసి పాఠశాలల అభివద్ధికి కృషి చేయాలన్నారు.

వింజమూరు: మండలం లోని ప్రాథమిక.ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లోని ప్రధానో పాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు శిక్షణ ఇచ్చారు. ఎంఇఒ మదు సూదన రెడ్డి ప్రారంభించారు. పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగ స్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. కార్య క్ర మంలో మాల కొండయ్య, శివకోటారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్, రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.

బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఒక్కరోజు శిక్షణ తరగతులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల తో పాటు విద్యాకమిటీ చైర్మన్ ల సహకారం తోడ్పాటుతో పాఠశా లలు మెరుగుపడ తాయని, పాఠశా లలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందనే ఉద్దేశంతో ఒక్కరోజు శిక్షణ తరగతి నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాలల కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి:పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమైదని మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల స్థాయి పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్ సభ్యులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి పాఠశాలల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమైనదని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లేదా సభ్యులు పాఠశాలలను తరచుగా సందర్శించి మధ్యాహ్న భోజనం, పాఠశాల శుభ్రత పరిశుభ్రత, తాగునీరు తదితర అంశాలను పరిశీలిస్తూ పాఠశాలల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీల విధులు బాధ్యతలను ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీలకు తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా రామకృష్ణారెడ్డి, ఫణి కుమార్, సుబ్బారెడ్డిలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, యాజమాన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నిల్వనీటిని తొలగించారు..
ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-ఉదయగిరి:నిల్వనీటిని తొలగించాలని డిసెంబర్ 27 ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి సబ్ రిజిస్ట్రార్ టి. మిల్కీ రోషన్ స్పందించి నీటి నిల్వ కుంటలను తన సొంత నిధులతో ట్రాక్టర్ తో మట్టిని తోలించి పూడ్చారు. ఈ సందర్భంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం లోని వివిధ శాఖల కార్యాలయాలకు వచ్చే ప్రజలు సబ్ రిజిస్ట్రార్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతోకా లంగా వర్షాలు రావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తహశీల్దార్, తదితర కార్యాలయాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడేవారు.నీటి కుంటన పూడ్చడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కోవూరు:సాంకేతిక రంగంలో వస్తున్న నూతన అంశాలు పోకడలపై ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ఐడియు నెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టెక్ సాక్షమ్-ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డేటా అనలటిక్స్ తదితర అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా అంకిత్, దీక్షిత్, మేధినిలు వ్యవహరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

వికలాంగుల చట్టం పై అవగాహన

ప్రజాశక్తి-కావలి: సమాజంలో వికలాంగులు వికాసం సంక్షేమం సాధికారిక కోసం 2016 చట్టంపై అవగాహన పెంచుకొని జీవితంలో ఎదగాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని పాతూరు లక్ష్మీ ఫిజియో థెరపీ ఆసుపత్రి ఆవరణలో వికలాంగుల సంక్షేమం కోసం పనిచేస్తున్న సక్షమ్ ఆధ్వర్యంలో 2016 వికలాంగుల చట్టం పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఎం. . మాల కొండారెడ్డి మాట్లాడుతూ వికలాంగులు అవమానాలుకు గురికాకుండా నిరాశ నిస్పృహ గురి కాకుండా ధైర్యంతో ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలను వినియోగిం చుకొని ఉన్నత విద్యను పొంది రిజర్వేషన్స్ చట్టంప్రకారం నాలుగు శాతం ఉద్యోగాలు పొందాలని కోరారు.కార్య క్రమంలో సక్షమ్ వికలాంగుల సంస్థ నాయకులు డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, ఎం.వేణుగోపాల్, కృష్ణారావు, నాగమణి, కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

In The Court of The III Addl. District Judge : Nellore
E.P.No. 640 / 2023
O.S.No. 156 / 2018

Bhumireddy Thirupal Reddy - D.Hr/Plaintiff
Vs
1. Chilaka Srinivasulu
2. Komara Jayaramaiah - J.Drs/Defendants

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను **తే20-01-2025దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

E.P. SCHEDULE

Kavali sub-registration, Kavali Municipality, Kavali Bit-1 village, Sy.No.1032,Kavali town, 8th ward (weaker section),Temple street, door No,8-18-8, in a complex

Item No-1 : Ground floor shop room No-3 in an extent of 3.25 ankanams or 26 sq.yards,with common are 120 sq.Feet being bounded by East : joint wall in between schedule shop room 3 and 4, South : Thummalagunta Varavakaluva along with joint passage, West : joint wall in between schedule shop room 3 and 2., North : NerellaSubbarao house compound wall along with own wall of schedule shop room. within the above boundaries an extent of 3.25 ankanams, within the same along with common area an extent of 120 Sq.ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights upto sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to VuravaKaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipalroad situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No-2: Ground floor shop room No-7 in an extent of 1.625 ankanams or 13 sq.yards, with common are 120 sq.Feet being bounded by, **East :** joint wall in between schedule shop room 7 and 8, **South:** Thummalagunta Varavakaluva along with joint passage, **West :** joint wall in between schedule shop room 7 and 6, **North:** Nerella Subbarao house compound wall along with own wall of schedule shop room, within the above boundaries an extent of 1.625 ankanams or 13 sq.yards, with common are 120 sq.ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights upto sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to Vurava Kaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No-3 : First floor shop rooms No-7 and 8 in an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 240 sq.Feet being bounded by: **East:** joint wall in between schedule shop room 8 and 9., **South :** joint passage. **West:** joint wall in between schedule shop room 7 and 6. **North:** Open to sky. within the above boundaries an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 240 sq. ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights up to sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to Vurava Kaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No-4: First floor shop rooms No-8 and 9 in an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 120 sq. Feet being bounded by, East : joint steps. **South :** Thummalagunta Varava kaluva along with joint passage, **West :** joint wall in between schedule shop room 8 and 7, **North :** Nerella Subbarao house compound wall along with own wall of schedule shop room. within the above boundaries an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 120 Sq.ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights upto sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to Vurava Kaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No.5: First floor shop rooms No.9 in an extent of 1.625 ankanams or 13 sq.yards,with common are 120 sq. ft being bounded by, **East :** joint steps. **South :** joint passage. **West :** joint wall in between schedule shop room 9 and 8, **North :** Open to sky. within the above boundaries an extent of 1.625 ankanams or 13 sq.yards, with common are 120 sq. ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights up to sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to Vurava Kaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No.6: Ground floor shop rooms No.10 in an extent of 1.625 ankanams or 13 sq.yards,with common are 120 sq. ft. being bounded by, **East :** joint wall in between schedule shop room11 and 10, **South :** joint passage, **West :** joint steps, **North :** open to sky. within the above boundaries an extent of 1.625 ankanams or 13 sq.yards,with common are 120 sq. ft erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights up to sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to VuravaKaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No-7 : Ground floor shop room Nos-10 and 11 in an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 240 sq.Feet being bounded by, **East :** joint wall of schedule shop room no.11., **South :** some extent is joint passage and some extent is Bridge, **West :** steps, **North :** Nerella Subbarao house compound wall along with own wall of schedule shop room within the above boundaries an extent of 3.25 ankanams or 26 sq.yards, with common are 240 sq.Feet erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights up to sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to VuravaKaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

Item No.8: First floor shop room No.11 in an extent of 1.625 ankanams or 13 sq.yards, with common are 120 sq. ft.Feet being bounded by **East:** joint wall of schedule shop room no.11, **South :** Joint passage. **West :** joint wall in between schedule shop room 11 and 10, **North :** Open to sky. within the above boundaries an extent of 1.625 ankanams or 13 sq.yards,with common are 120 sq. ft. erected shutters, roof materials, electricity fittings, electricity meter, connection, deposit etc., rights up to sky with all easement rights, joint rights in staircase, well, usage of well water, ingress and egress rights to peddapavani road situated on southern side to VuravaKaluva on southern side to the schedule property, joint rights for ingress and egress to Municipal road situated on Western side to the schedule property, an ordinary rights for ingress and egress to the schedule shop room etc. With all easement rights.

D.Hrs Value for Item Nos.1 to 8 Rs.80,00,000/-

Field Assistant Value for Item Nos.1 to 8 Rs.90,00,000/-

Market Value for Item Nos.1 to 8 (Rs.3,63,000/- + 2,65,500/- + Rs.5,31,000/-+ Rs.5,31,000/- + Rs.2,65,500/-, +Rs.2,65,500/-, Rs.5,31,000/- + Rs.2,65,500/-) Total Rs.30,18,000/-

టి.వి.శ్రీనివాసరావు, బికాం. బి.ఎల్.,
డిక్రీ హోల్డరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు, గ్రామసభల్లో భాగంగా దేపూరు పంచాయతీలో గురువారం జరిగిన సమావేశాల్లో ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దారు సుధీర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని, అర్జీల సత్వర పరిష్కారానికి కషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసనలో పంచాయతీ అభివద్ది కోసం తీసుకోవాల్సిన సలహాలు, సూచనలతో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తూ గ్రామంలోని పెండింగ్ పించన్లు పీడీఓ, తహశీల్దార్లు ఆయా లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం పల్లవోలు,ఇర్లపాడు గ్రామ సచివాలయాల్లో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్ గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఖాతా నెంబర్లు ఉండి పట్టాదారు పాస్‌పుస్తకాలకు, కంప్యూటర్ అడంగల్ లో చేర్పులు మార్పుల కోసం రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోమండల సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి రాజశేఖర్, వెంకటేష్, పల్లవోలు ఉపసర్పంచ్ గంగినేని తిరుపతి, టిడిపి నాయకులు మాడుపూరు చంద్రబాబు, వేమూరి సుబ్బారావు, ఇర్లపాడు సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు యాదవ్, నాగేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యం ప్రమాదాలతో బెంబేలు..!
జాతీయ రహదారిపై పర్యవేక్షణ కరువు

ప్రజాశక్తి-వరికుంటపాడు:ప్రకాశం జిల్లా నుంచి నెల్లూరు జిల్లాను కలుపుకొని తిరుపతి జిల్లా ఏర్పేడు వరకూ నిర్మించిన 565జాతీయ రహదారి నిత్యం ప్రమాదాలుగా మారింది. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రమాదాలు జరిగిన రహదారిలా గుర్తింపు పొందింది. గ్రామీణ ప్రాంతాలు కావడం వలన జాతీయ రహదారి నిబంధనలు తెలియక అవగాహన లోపంతో ప్రమాదాల బారిన పడే వారు కొందరైతే, అధిక వేగంతో వెళుతూ గేదెలను ఢీ కొట్టి ప్రమాదాల బారిన పడేవారు మరికొందరు. మద్యం మత్తులో ప్రమాదాలను కొని తెచ్చుకునేవారు మరికొందరు. ఇవన్నీ ఒక కారణమైతే నాసిరకంగా నిర్మించడం వల్ల రోడ్డు కుంగిపోయి వేగంతో వచ్చే బండ్లు బ్యాలెన్స్ తప్పి ప్రమాదాల పడిన పడేవారు అత్యధికంగా మారారు. మర్రిపాడు మండలం, తిమ్మారెడ్డిపల్లి బుధవాడ మధ్యలో ఉన్న కల్వర్టు ఇటీవల ఇద్దరు ప్రాణాలను తీసింది. దాని గురించి జాతీయ రహదారి భద్రతా సిబ్బంది కూడా పట్టించుకున్న దాఖలాల్లేవు. నర్రవాడ, దుత్తలూరు, నందిపాడు ఈ ప్రాంతాలైతే ప్రమాదాలకు పెట్టింది పేరుగా మారాయి. వాహనదారుల దగ్గర టోల్ ఫీజులు వసూలు చేస్తున్న రహదారి మెయిన్‌టైన్ పనులు నిర్వహించే గుత్తే దారులకు లక్షల రూపాయల బిల్లులు చెల్లిస్తున్నా రోడ్డుపై ఉన్న లోపాలను సరిదిద్దటంలో జాతీయ రహదారి నిర్వహణ సంస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వస్తున్నాయి. రెస్ట్ ఏరియాలలో మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడంతో దూర ప్రాంత ప్రయాణికులు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. ఏర్పేడు దగ్గర నుంచి పామూరు వరకు అనేక చోట్ల రోడ్డు కుంగిపోయి ఎగుడు దిగుడుగా ఉండటంతో అర్ధరాత్రి ప్రమాదాలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయని అలాంటి ప్రదేశాలను గుర్తించి తక్షణం మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

శిథిలావస్థలో వసతి గృహాలు..

ప్రజాశక్తి -వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు, దుత్తలూరు మండలాల్లో ప్రభుత్వ వసతి గృహాలు దయనీయ స్థితిలో ఉన్నాయి. వరికుంటపాడు మండలంలో వరికుంటపాడు, కాకొల్లువారి పల్లిలో వసతి గృహాలు ఉన్నాయి. దుత్తలూరు మండలంలో దుత్తలూరు, నందిపాడు, నర్రవాడలో గ్రామాల్లో వసతి గృహాలు ఉన్నాయి. రెండు మండలాల్లో మొత్తం ఐదు వసతి గృహాలు ఉన్నాయి. ఈ మండలాల్లో దశాబ్దాల క్రితం ఈ భవనాలు నిర్మించడంతో ప్రస్తుతం శిథిలమైన భవనాలు, విరిగిన చెదలు పట్టిన తలుపులు, కిటికీలు, పెచ్చులూడిన పైకప్పులు దర్శనమిస్తున్నాయి. నిర్వహణ లేమితో క్రమేణా ఈ భవనాలు శిథిలావస్థకు చేరడంతో గోడలు బీటలు వారి, శ్లాబు పైకప్పు పెచ్చులూడి పోయి వర్షాకాలంలో ఉరుస్తున్నాయి. దీంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ భయం నీడన బతకాల్సిన పరిస్థితి నెలకొంది. కిటికీలు తలుపులు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస వసతులు లేనందున విద్యార్థులు వసతి గృహాల్లో ఉండేందుకు సుముఖత చూపడం లేదు. దీంతో ఆ వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. గత ప్రభుత్వం పాఠశాలల్లో ప్రవేశ పెట్టినట్లుగా వసతి గృహాల్లో సైతం నాడు నేడు కింద సదుపాయాలు కల్పిస్తామని సంబంధిత అధికారులచే నివేదికలను తయారు చేయించింది గత ప్రభుత్వం. ఈ పథకం అమలుకు నోచుకోక పోవడంతో విద్యార్థులు సమస్యలు మధ్యే గడపాల్సిన పరిస్థితి. ఇకనైనా అధికారులు స్పందించి వసతి గృహాల్లో కనీస వసతుల కల్పనకు మరమ్మతులు చేపట్టడం, లేక నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.

దస్తావేజులు పోయినవి

తోట కోటేశ్వరరావు తండ్రి కొండయ్య, నివాసం మాచవరం గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా. నేను కందుకూరు నుండి మాచవరం గ్రామానికి బస్సులో వెళ్ళుతున్న సమయంలో నాయొక్క ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం: 10450/2024. ఈ దస్తావేజు ఎవ్వరికైనా దొరికిన యడల పై అడ్రస్సుకు గానీ క్రింది ఫోన్ నెంబరుకు గానీ తెలుపగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును
ఫోన్: 73868 84459

మహారాజశ్రీ గూడూరు VII వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S No.15/2024
కొండూరు వేంకటసుబ్బరాజు ...వాది
వర్సస్
1. కొండేపాటి గంగా ప్రసాద్ & అదర్స్ ...ప్రతివాదులు
6) పత్రా కిష్టయ్య, తండ్రి కిష్టయ్య, కొండదిబ్బ గ్రామం, నెల్లూరు టౌన్ & సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
8) చెన్నారెడ్డి వంశీ చైతన్య రెడ్డి, తండ్రి శేషారెడ్డి, నెల్లూరు టౌన్ & సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు

పై నెంబరు దావా పిటిషన్ వాది దాఖలు చేసి వున్నాడు. మీకు నోటీసు నిమిత్తం తే: 26.04. 2025న వాయిదా వేసి వున్నారు. కనుక ఆ రోజు మీరుగానీ, మీ తరపు లాయర్‌గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది.

ఇట్లు
యస్.నాగేశ్వరరావు
పి. లోకేష్
వాది తరపు న్యాయవాదులు
సెల్: 9848643387
8125556236

నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 465 / 2021
నెల్లూరు సుశీలమ్మ - వాది
Vs
పూండ్ల సుబ్బా రావు - ప్రతివాది

To,
పూండ్ల సుబ్బా రావు, తండ్రి లేట్ సుందరం,
ఆటో డ్రైవర్, నివాసం: 3వ మైలు,
బి.ఆర్.అంబేద్కర్ నగర్, నవలాకుల గార్డెన్,
నెల్లూరు రూరల్ మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

నోటీసు

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే28-01-2025** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి. రమేష్, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.